# 'గోద్రెజ్' హోం సెక్యూరిటీ

- అన్ని వర్గాలకు అందుబాటులో
వైఫైతో కూడిన సీసీ కెమెరాలు
- మొబైల్ ఫోన్‌తో అనుసంధానం
- దేశంలోనే ప్రప్రథమం: మెహెర్ నోష్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: గృహోపకరణాలు, భద్రతా పరమైన పరికరాల తయారీలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన గోద్రెజ్ సంస్థ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన హోం సెక్యూరిటీ వ్యవస్థను ఆవిష్కరించింది. ఇంటి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వైఫై కనెక్టివిటీతో సీసీ కెమెరాలను రూపొందించింది. మొబైల్ ఫోన్‌తో అనుసంధానం చేసుకుని ఇంటి భద్రతను ప్రపంచం నలుమూలల నుంచి పర్యవేక్షించే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరలకే వీటిని మార్కెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని గోద్రెజ్ అండ్ బోయ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మెహెర్‌నోష్ పితావాలా తెలిపారు.

మంగళవారం హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో భద్రతకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తూ ఈవ్ హోమ్ కెమెరాలను రూపొందించామని చెప్పారు.

వారంలోగా దేశవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాల్లో రికార్డు స్థాయిలో ఆవిష్కరించి చరిత్ర సృష్టించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఒకే పరికరం అనేక రకాల భద్రతా ప్రమాణాలను కలిగివుండే సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. మెమొరీ కార్డు సదుపాయంతో ప్రతి సంఘటనను రికార్డు చేయగలిగే ఈ సీసీ కెమెరాలతో మొబైల్‌తో అనుసంధానం చేసుకుని జరిగే ప్రతి ఘటనను పర్యవేక్షించ వచ్చునన్నారు.

అలాగే ఇంటిలో ఉండే చిన్నపిల్లలు, వృద్ధులకు ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఈ అధునాతన వ్యవస్థతో పొందవచ్చున న్నారు. ఈ సీసీ కెమెరాల ధరలను రూ.5,500 నుంచి రూ.9,900లుగా నిర్ణయించినట్లు మెహెర్‌నోష్ పితావాలా చెప్పారు. 50 మోడళ్ళలో ఈ కెమెరాలను ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. రూ.24వేలకే వీడియో డోర్ ఫోన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.